ఒకేరకమైన పనికి ఒకేతరం అనే వినాదం ఏనాటినుండో నాయకు లుద్ఘోషిస్తున్నారు. కాని అది ఆచరణలో మే మాత్రం కల్పించుచున్నదో చూడండి (1) కేంద్ర ప్రభుత్వంలోని ఉపాధ్యాయులకు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులకు గల తేడాలు

కేంద్ర ఉపాధ్యాయుల జీతం + డి.ఏ 140+42 00 అం. ప్రస్తుత ఉపాధ్యాయుల జీతం + డి.ఏ 80 00+20 00 అనగా తేడా 80; ఎల్ టి అసిస్టెంట్లకు సీనియర్ పండితులకు 170+54 00 అం. ప్రస్తుత 80+20 00 అనగా తేడా 74 వుంది

మద్రాసురాష్ట్ర ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులకుగల తేడాను గూడ గమనింపుడు. మద్రాసులో పెకండరీగ్రేడు ఉపాధ్యాయునకు 80+42 00=132 00 రూ ఇచ్చుచున్నారు ఎల్ టి లు సీనియరు పండితులకు 140+42.00=182 00 ఇచ్చుచున్నారు.

అనగా సెంట్రల్ ఉపాధ్యాయుల కంటే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులు నెల 1 కి 80 రూ నుండి 74 రూ తక్కువ జీతముతోను మదరాసు వారికంటే రు 32 00 లు తక్కువ జీతముతోను పనిచేయుచున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో మదరాసు వారి కంటే (1) పని దినములు సంవత్సరమునకు 20 హెచ్చు (2) వారి కంటే శనివారం అదికముగా పనిచేయుచున్నాము. (3) దినమునకు పనిచేయు గంటలు గూడ వారి కంటె హెచ్చు 4) సంవత్సరమునకు 200 గంటలు అదనముగా పని చేయుచున్నారు ఇన్ని జీతభత్యములలో మాత్రం మదరాసు వారు పనికి ఇరవై పైచిలుకు అంధ్రలో పనికి పదునైదు నెలలకు బదో అరో పెంచుచున్నారు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల కేమి న్యాయము చేకూర్చుచున్నదో పెదలూ ప్రభుత్వ యంత్రాగమూ ఆలోచించాలని కోరుచున్నాను

మదరాసు రాష్ట్రం - తమ ఉద్యోగులకు అదనపూర్వమే కేంద్ర ఉద్యోగులతో సమానముగా 'డి ఏ' ను పెంచింది, 'డి ఏ' పెంపుదలలో ప్రతి దపా మదరాసు వారిక్షేమము దడుగు వేయుచున్నారు

మరొక మనవి: తమ ఉద్యోగులపై 'ఓవర్ టైమ్' (220 పని దినములు 1200 గంటలు ఉపాధ్యాయుల విశ్రాంతిమ చేయుటలో చూపు చొరవ వారి కాదాయము గలిగించుటలోను చూపరూ?

ప్రస్తుతము స్పష్టముగా కాన్పించుచున్న డి ఏ లోని తేడాను ముందు తొలగించి మిగిలిన విషయాలనే రాడోవు 'పేకమిషన్'కు వదలవలయునని విన్నవించు చున్నాను అన్నదే ఉపాధ్యాయులలో, ఉద్యోగులలో అలముకొనుచున్న నిరాశా నిస్పృహలను తొలగించి వారగుదుకు తద్వారా వారి నిత్యకర్తవ్యములో నూతనోత్సాహమును వారి నిత్యజీవితములో నవజీవనమును సృష్టించ గోరుచున్నాను.

ఇట్లు,
యం కృష్ణమరాజు కార్యవర్గ సభ్యుడు
చిత్తూరుజిల్లా సంఘ పరిషత్తు పాఠశా॥,
విజయవాడ-3

డిగ్రీకోర్సుల పరీక్షాకాలం

మహాశయా

ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు డిగ్రీ కోర్సులోని రిపెన్సర్ తదితర సమస్యలకు వ్యతిరేకంగా గత నవంబరు 16 నుండి 9 రోజులపాటు సమ్మె జరిపారు. పదవ తరగతుల ప్రవేశపరీక్షలపై సమ్మె ప్రభావము అ తర్వాత జరిగిన యూనివర్సిటీ సిండికేటు సమావేశంలో విద్యార్థులకోర్కెలనుపరిశీలించుటకు ఒకకమిటీని నియమించారు ఈ కమిటీ సిబ్బందిని నిలాబరుసుకు ఏవిధమైనవిపేదికలివ్వని పరిస్థితులలోనున్నదనిపించినదనిపించి ఈ కమిటీ సమావేశంలో విద్యార్థులకోర్కెలనుపరిశీలించుటకు ఒకకమిటీని నియమించారు ఈ కమిటీ సిబ్బందిన

మెట్ట సేవ్యము

పైరులు సమృద్ధిగా పెరగడానికి కావలసినంత వర్షం పడని ప్రాంతాలు మనదేశంలో ఎన్నో వున్నాయి. ఆ ఇచ్చే కొద్ది వర్షంకూడా సమయానికిరాకపోవడం అందువలన పైరులు దెబ్బతినడం జరుగుతుంటుంది. అటువంటిచోట్ల కొన్ని ప్రత్యేకమయిన జాగ్రత్తలు వహించి పాగుచేయవలసి వుంటుంది. దానినే 'మెట్ట సేవ్యము (బెటసేద్యము) అంటారు. ఇట్లా పాగు చేయడం వలన కురిసే కొద్దిపాటి వర్షపునీరు వృధా కాకుండా చేసి దాని పొదుపుతో పైరు దక్కేటట్లు చేయవచ్చును నేలను గుల్లగా చేసి అది నీటిని ఇముడ్చుకునేటట్లు చేయడం ద్వారాను నేల నీటబలాని లోపలనుండి నీరు ఆవిరి అయిపోకుండా చూడడం ద్వారాను నీటిని కాపాడేసి పిచ్చిమొక్కలన్ని దీసివేసి దున్నడం లిందడం ద్వారాను అరిసే కొద్దిపాటి వర్షపునీటి వలన హెచ్చు ప్రయోజనం పొందడవచ్చును

మెట్ట సేద్యములో ఎనిమిది ముఖ్యమైన పనులున్నాయి అవి 1 తగిన నేలను ఎన్నుకోవడం 2 వాలునిబట్టి గట్లు కట్టడం 3 వాలునిబట్టి సాగుచేయడం. 4 తగినంత ఎడువులు వేయడం 5 సరయిన పైరుని ఎన్నుకోవడం 6 సరిగా విత్తనాలను చల్లడం 7 వరుస విడిచి వరుసగా రెండు పైర్లను పాగుచేయడం 8 సస్య పరివర్తనం

నేలను ఎన్నుకోవడం

వర్షపాతం కొద్దిగాగల నేలన్నీ సాగుకు పనికిరావు మరీ ఏటవాలుగావున్నా మరీ ఎగుడు దిగుడుగా వున్నా ఆ నేల పనికిరాదు. ఏటవాలు ఎక్కువగా వున్న నేలలో నీరు నిలవదు అటువంటి నేలలో గడ్డి పెంచవచ్చును లేదా చెట్లు పెంచవచ్చును కొన్నవంటి పైర్లకు లోతైన నేల కావాలి కనుక లోతు లేని నేలలో ఇవి పెరగవు. అటువంటి లోట వేడుకనగ ఉలవలు వంటివి పండించవచ్చును కనుక పైరుకు అనువైన నేలనే ఎన్నుకోవాలి

వాలునుబట్టి గట్లుకట్టడం

వాలునుబట్టి గట్లు కట్టడంవలన (1) పైరుకు వలసిన నీరు ప్రవహింపోక నిలిచి నేలలో ఇంకుతుంది. (2) సారే నీటి వేగానికి సారవంతమైన పై మట్టి కొట్టుకుపోదు. పొలంలోని సమానమయిన ఎత్తుగల భాగాలను కలిపే రేఖకు "వాలు రేఖ" అంటారు ఈ వాలు రేఖ వస్తువరించి గట్లు కట్టడం వాలు జాగ్రత్తగ కొలతలు తీసుకుని చేయవలసిన పని. మీ ప్రాంతపు వ్యవసాయదారుడిగాని తూనరక్షణాధికారినిగాని సంప్రతించి గట్లు కట్టండి ఇందువలన మీ పైరు దిగుబడి సూటికి 11 నుండి 22 పాళ్ల హెచ్చుతుంది మీరేగాక చుట్టుప్రక్కల వున్న రైతులందరూ వారివారి పొలాలకు ఈవిధంగా గట్లు వేయాలి. లేదా ప్రమోజన ము రదు

వాలునిబట్టి సాగుచేయడం

వాలునిబట్టి గట్లుపేసి వూరుకుంటే లాభం లేదు. వాలునిబట్టే దున్నడం విత్తనాలు చల్లడం వంటి పనులు చేయాలి గుల్ల నేలనూ కొద్ది లోతు గల నేలలనూ దున్నవక్కర్లేదు లోతైన నేలలను మూడు నాలుగేండ్ల కొకసారి దున్నాలి ఇది కష్టమైతే పొలాన్ని మూడు భాగాలు చేసి ఒక్కో భాగాన్ని ఒక్కో సంవత్సరం దున్నాలి. ఏడు మొక్కలు పూర్తిగా నశించేవరకూ పొలాన్ని దున్నాలి ఈ పని మార్చి ఏప్రిల్ నెలలో ఆరంభించడం మంచిది.

లోతుగా దున్నితే గడినేల గుల్లగా అయి వీధి ఇంకుతుంది లోతునేలనుదున్నిన మూడు వారాల తర్వాత ఒకసారి. అటుపిమ్మట నెల కొకసారి చొప్పున గుంటక తోలండి మిగతా నేలలో కలుపే జూన్‌లో ఒకసారి జూలైలో ఒకసారి గుంటక తోలండి వర్షాలు ఆలస్యంగా వస్తే జూలై ఆగస్టులో గుంటక నొక్కసారి తోలడం మంచిది.

సరిగా ఎరువులు వేయడం

పశువుల పెంటగాని కంపోస్టుగాని వేసే పైరుకు కావలసిన ఆహారములిండడమేగాక నేల క్రమంగా మెత్తగానయి నీటిని నీల్చుకోగలుగుతుంది. ఎకరాకు 12 బండ్ల పశువుల పెంటను వరాలు ఆరంభం కాక ముందేవేసి పొలంలోకి కలిసిపోయేట్లు చూడాలి ఏటవాలు ఎక్కువగా వుండే మీ పొలంలో భాగం వంట కపైర్ నిమిత్తం చెట్లను పెంచితే, అంత మేరకు పేడను పిడకలు వగైరా చేయనక్కరలేదు అట్లు మిగిలిన పేడను ఎరువుగా వాడవచ్చును

సరైన పైరుని ఎన్నుకోవడం

కొన్ని పైరులు కొద్దికాలంలోనూ కొన్ని దీర్ఘకాల రోహ కోతకు వస్తాయి కొన్నిటికి ఎక్కువనీరు అవసరం. కొన్నిటికి కొదినీరు చాలు కొన్ని పైర్లు వర్షం అవసరమయినా తగినా తటుకుని నిలవగలవు కనుక మీ ప్రాంతానికి నేలకూ ఋతువుకూ తగిన పైరుని మీ వ్యవసాయదారిని అడిగి ఎన్నుకోండి.

విత్తనాలను చల్లడం

మెట పొంతాలలోని పొలాలో విత్తనాలను దట్టంగా చల్లితే ఎక్కువ దట్టంగా వస్తాయి కాని వాటికి సరిపడేంతనీరు ఆ పొలాలలో వుండదు కనుక మొక్కలన్నీ సరిగా పెరగవు నీరు చాలక వాడి చచ్చిపోవచ్చును కనుక తక్కువ విత్తనాలను దూర దూరంగా చల్లితే మొక్కలు తక్కువగావస్తాయి కాని వాటన్నిటికీ తగిన నీరుంటుంది. అవి దక్కుగా పెదుగుతాయి మంచి దిగుబడినిస్తాయి గొర్రు పాయంతో

శ్రీ ఎం. ఎల్. ఎన్. అయ్యంగార్

వరుసకూ వరుసకూ మధ్య ఎక్కువ దూరం ఉండేగిరిలో విత్తనాలు చల్లితే కలుపుతీయడం అంతరకృషి సులభమవుతుంది.

దక్కను ప్రాంతంలో పైరు (రాబి) కాడురో జొన్న సాగుచేసేట్లయితే వరుసకూ వరుసకూ మధ్యన 45 సెంటిమీటర్ల దూరముండేటట్లు చల్లడానికి హెక్టారుకు (2 5 ఎకరాలకు) 4½ కిలోల విత్తనాలు సరిపోతాయి ఖరీఫ్ (వునాస) జొన్న సజ్జ వంటి పైర్లకు హెక్టార్‌కు 5½ కిలో ధాన్యం చాలును

రబీపైరు కయితే 10 సెంటిమీటర్ల లోతున ఖరీఫ్ పైరుకయితే 7 5 సెంటిమీటర్ల లోతున విత్తనాలు చల్లాలి ఇంతలోతునసే మొక్కలు పెళ్ళకు కావలసిన తేమ లభిస్తుంది

ఇట్లాకాక పైపైన చల్లితే విత్తనాలు అంకురించడానికి తగిన తేమకూడా వుండదు ప్రమవృద్ధా అయి ఆర్థికనష్టం కలుగుతుంది. విత్తనాలకు మందు పట్టించి చల్లడం శ్రేయస్కరం



గొర్రుతో వరుసలలో విత్తనాలు చల్లితే దిగుబడి హెచ్చుతుంది

వాలునిబట్టి సాగుచేస్తే నీరు వీడు ఇంకుతుంది పై మట్టి కొట్టుకుపోదు

వలసిన పని. మీ ప్రాంతపు వ్యవసాయదారిగాని తూనరక్షణాధికారినిగాని సంప్రతించి గట్లు కట్టండి ఇందువలన మీ పైరు దిగుబడి సూటికి 11 నుండి 22 పాళ్ల హెచ్చుతుంది మీరేగాక చుట్టుప్రక్కల వున్న రైతులందరూ వారివారి పొలాలకు ఈవిధంగా గట్లు వేయాలి. లేదా ప్రమోజన ము రదు

వాలునిబట్టి సాగుచేయడం

వాలునిబట్టి గట్లుపేసే పూరుకుంటే లాభం లేదు. వాలునిబట్టే దున్నడం విత్తనాలు చల్లడం వంటి పనులు చేయాలి గుల్ల నేలనూ కొద్ది లోతు గల నేలలనూ దున్నవక్కర్లేదు లోతైన నేలలను మూడు నాలుగేండ్ల కొకసారి దున్నాలి ఇది కష్టమైతే పొలాన్ని మూడు భాగాలు చేసి ఒక్కో భాగాన్ని ఒక్కో సంవత్సరం దున్నాలి. ఏడు మొక్కలు పూర్తిగా నశించేవరకూ పొలాన్ని దున్నాలి ఈ పని మార్చి ఏప్రిల్ నెలలో ఆరంభించడం మంచిది.

లోతుగా దున్నితే గడినేల గుల్లగా అయి వీధి ఇంకుతుంది లోతునేలనుదున్నిన మూడు వారాల తర్వాత ఒకసారి. అటుపిమ్మట నెల కొకసారి చొప్పున గుంటక తోలండి మిగతా నేలలో కలుపే జూన్‌లో ఒకసారి జూలైలో ఒకసారి గుంటక తోలండి వర్షాలు ఆలస్యంగా వస్తే జూలై ఆగస్టులో గుంటక నొక్కసారి తోలడం మంచిది.

సరిగా ఎరువులు వేయడం

పశువుల పెంటగాని కంపోస్టుగాని వేసే పైరుకు కావలసిన ఆహారములిండడమేగాక నేల క్రమంగా మెత్తగానయి నీటిని నీల్చుకోగలుగుతుంది. ఎకరాకు 12 బండ్ల పశువుల పెంటను వరాలు ఆరంభం కాక ముందేవేసి పొలంలోకి కలిసిపోయేట్లు చూడాలి ఏటవాలు ఎక్కువగా వుండే మీ పొలంలో భాగం వంట కపైర్ నిమిత్తం చెట్లను పెంచితే, అంత మేరకు పేడను పిడకలు వగైరా చేయనక్కరలేదు అట్లు మిగిలిన పేడను ఎరువుగా వాడవచ్చును

సరైన పైరుని ఎన్నుకోవడం

కొన్ని పైరులు కొద్దికాలంలోనూ కొన్ని దీర్ఘకాల రోహ కోతకు వస్తాయి కొన్నిటికి ఎక్కువనీరు అవసరం. కొన్నిటికి కొదినీరు చాలు కొన్ని పైర్లు వర్షం అవసరమయినా తగినా తటుకుని నిలవగలవు కనుక మీ ప్రాంతానికి నేలకూ ఋతువుకూ తగిన పైరుని మీ వ్యవసాయదారిని అడిగి ఎన్నుకోండి.

విత్తనాలను చల్లడం

మెట పొంతాలలోని పొలాలో విత్తనాలను దట్టంగా చల్లితే ఎక్కువ దట్టంగా వస్తాయి

సమానాంతరంగానే వుండి తీరాలి

సస్య పరివర్తనం

ఒకే పైరును మళ్ళీ మళ్ళీ అదేనేలలో పండించడం మూలంగా ఆ నేల సత్తువను కోల్పోతుంది కనుక ఒకదాని తర్వాత మరొకటి చొప్పున వేర్వేరు పంటలను పండించాలి ఈ విషయంలో తగు సంహాలను మీ వ్యవసాయదారి ఇవ్వగలరు. ఒక్కొక్కసారి పొలమును పడావుగా (ఏమీ పండించకుండా) వుంచడం వలన నేల తనస్థితిని తత్తువను పూర్తిగా సంపాదించుకుని తర్వాత పైరుకు దోహదమివ్వగలిగి అవకాశం వుంది పొలమంతటినీ ఒకసారే గాక దానిని అరు ఎనిమిది భాగాలుగా విభజించి ఒక భాగం తర్వాత ఒకటిగా సంవత్సరంపాటు పడావుగా వుంచవచ్చును కాని ఇట్లా పడావుగా వుంచడం లోతు నేలలకే గాని, లోతు లేని నేలలకు పనికిరాదు.

ఎక్కువ దిగుబడి హెచ్చు లాభము

వరపాతం తక్కువగా వున్నంత మాత్రాన పైరు దిగుబడి తక్కువగా నుండనక్కర్లేదు పైన వివరించిన ఎనిమిది తర్వాలను తీసుకుని మెట్ట సేవ్యముచేస్తే తప్పక ఇప్పటికన్న ఒక టిన్నర లేదా రెండు రెట్లు ఎక్కువ దిగుబడిన పొందగలరు కాని ఈ పద్ధతిని మీ రొక్కరు అనుసరిస్తే బాలదు మీ ఇరుగు పొరుగు రైతులందరూ సహకరించి అందరూ గట్లుకట్టి ఈ పద్ధతిని సాగుచేస్తే కాని పూర్తి లాభం పొందరు కనుక అందరూకలిసి జాతీయమైన పద్ధతిలో కృషిచేసి వరంలేని చోట్ల కూడా పైర్లను సమృద్ధిగావండించుదు (ఎఫ్ ఐ యు)

ఆళ్ళగడ్డ, నంద్యాలలో ఎరువులబ్లాక్ మార్కెట్

ప్రభుత్వం తక్షణచర్య తీసుకోవాలని విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 8

ఆళ్ళగడ్డ నంద్యాల తాలూకాలలో యూరియా అమ్మోనియం సల్ఫేటు బ్లాకు మార్కెటు గురించి కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ అడపా రామిరెడ్డి ఈ విధంగా ప్రకటిస్తున్నారు

కర్నూలుజిల్లా నంద్యాల ఆళ్ళగడ్డ తాలూకాలు కె. సి. కెనాలు క్రింద వరివంట కేంద్రంగా రాయలసీమలో పరిగణింపబడివుంది. ఈ కేంద్రంలో ప్రభుత్వంవారు ఎకరానికి 5 6 కిలోలకు మించకుండా అమ్మోనియం సల్ఫేటు పంపిణీవారి ద్వారా సప్లయిచేస్తున్నారు. కానివారే అక్కడక్కడా ఎకరానికి 50 కిలోల అమ్మోనియం సల్ఫేటువారి అధికమంట వండించమని బోర్డులు వేసిపెట్టారు. అంటే మిగతా కిలో గ్రాములు బ్లాకుమార్కెటులో కొనమని దానిఅర్థమా! ప్రభుత్వంవారేమో రైతులకు అవసరానికి పరిపడేదానిలో సగం కూడా సప్లయి చేయలేకపోతున్నారు అదేసమయంలో నంద్యాలలో ఆళ్ళగడ్డలో వుండే పెద్ద పెద్ద వ్యాపారస్తులు బాహాటంగా కావలసినంత పరుకు యూరియా 45 00 రూపాయల చొప్పున (32 21 రూ కంట్రోలు దర) సల్ఫేటు 60 నుండి 65 రూపాయలదాకా (37 50 కంట్రోలు ధర) అమ్ముతున్నారు

ప్రభుత్వం వారు యీ సల్ఫేటు బ్లాకు మార్కెట్టుకి పోకుండా ఆరికట్టి రైతులకు కావలసిన మేరకు కంట్రోలు ధరకు సప్లయి చేయగలందులకు గట్టిదర్యాప్తు తీసుకోవలసినదిగా కోరుతున్నాను"

నర్సీపట్నంలో సారా షాపులు

నర్సీపట్నం మార్చి 10

నర్సీపట్నం గ్రామంలో మద్యపాన నిషేధ కాలం ఒక సబ్‌యిన స్పెక్టరు ఒక పెట్టి అనగా 7 గుడ్డు గార్డులతో పని చేస్తున్నది

అయినప్పటికి సారా వ్యాపారము ముమ్మరంగా సాగుతున్నది. నర్సీపట్నం కొత్తవీధిలో మూడు సారా దుకాణాలు గ్రామం మధ్యగా గల రెండు సినిమాహాలుల ప్రక్కన నాలుగు సారా అంగళ్ళు పెద్దచెరువు ప్రక్కన రెండు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసుకు వెళ్ళే దారిలో మూడు హరిజనవాడ సమీపంలో రెండు వెడుళ్ళ మార్కెట్టు సమీపంలో రెండు యీ విధంగా పందొమ్మిది దుకాణాలు నిర్వహింపబడుతున్నాయి

ఈ దుకాణాలకు సారా తయారు చేసి పంపటంలో పాములవాక తర్కసాగరం బొద్దేపల్లి లక్ష్మీపురం వగైరా చుట్టుపట్లగల పల్లెలు ప్రాధాన్యత వహిస్తున్నాయి యీ పల్లెలుకూడా నర్సీపట్నం ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరుగారి యిలాకాలోనే వున్నవి

పై అరాచకము ప్రొహిబిషన్ వారికి తెలిసే జరుగుచున్నదని ప్రజలు అభిప్రాయపడుటలో ఆశ్చర్యంలేదు ఊరిలో ఒక మద్యపానందుకాణాలు దూరంగావున్న సారా షాపులకు దారిమాపే రెండు హరికేన్ లాంతర్లు వేలాడదీయబడటం మద్యపాన నిషేధపు రోజులలో మనోహర దృశ్యముగా వున్నది.

విజయవాడ మార్చి 10

హిందీ ప్రచారసభ హైదరాబాదు వారి నాగరీదోధ్ మొదలు విద్వాన్ వరకు మార్చి 13 14 15 తేదీలలో విజయవాడ పటమండలి హిందూహైస్కూలు, గాంధీనగరమందు జరుగుతాయి

రిటైరైన పనివారిస్థానే వారి కుమారులకు ఉద్యోగం

నిజాంసాగర్ ప్రాజెక్టు కార్మికుల డిమాండ్లకు ప్రథమ విజయం

బోధన్ మార్చి 8

నిజాం సాగర్ ప్రాజెక్టు వర్కర్స్‌యూనియన్ ఆందోళనపలితంగా పనిలోనుండి తొలగించిన 82 మందిని ప్రాజెక్టు అధికారులు మరల కొలువులోకి తీసుకొన్నారు. నర్సీయు పూర్తిఅయిన 6గురు కార్మికులస్థానాలలో వారి కుమారులను వేశారు అలాగే నర్సీయులోవుండి మరణించిన వారి ఉద్యోగాలలో వారి కుమారులను కూడా పనిలోకితీసుకొన్నారు పరిష్కారంగాక మిగిలివున్న సమస్యలను గురించి యీనెల 4 వ తేదీన యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జమూరి బాలయ్య ప్రెసిడెంటు శ్రీ జమీల్ రహిమాన్‌గారలు జిల్లా ఏగ్జిక్యూటివ్ ఇంజనీయరు శ్రీ వి. సత్యానందరావుగారిని కలుసుకొని వివరించారు ఇంజనీయరుగారు సావధానంగా విని మొత్తం సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని ఒక రోజుల్లో దర్పలకు పైను పరుకు దని కాబట్టి ఏప్రిల్ 16 వ తేదీన పురయులం దర్పించుదామని హామీ ఇచ్చారు

పరిష్కార కావలసిన సమస్యలు ఇవి: పెన్షన్ గ్రాట్యూటి కాబుల్‌పరికి శెలవు డిపాజిట్ పైకంవాపసు డ్రస్సులు" ప్రమోషన్లు" వుద్యోగులందరికి పర్మినెంటుచేయుట పైకిలు అలవెన్సు "పైటు అలవెన్సు ఓవర్‌టైం అలవెన్సు (వి వి)

సిరిసిల్ల తాలూకా చేనేత కార్మిక సంఘం

సిరిసిల్ల మార్చి 10

ఈనెల 6 వ తేదీన శ్రీ రొక్కుల ఎల్లన్న అధ్యక్షతన చేనేత కార్యకర్తల సమావేశము ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయములో జరిగినది.

ఈ సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ డా॥ వి హెచ్ వెంకట్రామారావు పాల్గొని కార్మిక సమస్యలపైన మాట్లాడినారు కార్మిక సంఘాన్ని స్థాపించుకొని కార్మికులకు సహాయము చేయవలసిందిగా ఉద్బోధించారు

తర్వాత సిరిసిల్ల తాలూకా చేనేత కార్మిక సంఘాన్ని స్థాపించుటకు తీర్మానించారు 15 మంది సభ్యులతో కమిటీని వేశారు తక్రిది వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

శ్రీ అడెపు పెంటయ్య అధ్యక్షులు శ్రీ గుర్రం కొంతయ్య ఉపాధ్యక్షులు శ్రీ కొక్కుల యెల్లన్న కార్యదర్శి అడెపు రాజేశం సహాయ కార్యదర్శి నలగొండ వరదరాజం కోశధికారి

పారిశ్రామిక వసరుల పరిశీలనా బృందం రాజమండ్రి రాక

రాజమండ్రి మార్చి 8

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని పారిశ్రామిక వసరులను పరిశీలించుటకు ప్రభుత్వం నియమించిన బృందాలలోని ఒక బృందం 8 వ తేదీన కాకినాడనుండి ఇక్కడకువచ్చింది

ఈ బృందంలో శ్రీయుతులు హంపరాక్ గుప్త (వైర్మన్) హెచ్ వి మర్సంట్ ఎం ఎస్ ధిగేలువున్నారు వీరివెంట రాష్ట్ర పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డేవిడ్ నెల్లి కూడా వున్నారు

ఈ బృందంవారు స్థానిక ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లును సందర్శించారు మిల్లు కార్యదర్శి శ్రీ ఆర్ వి. మహేశ్వర్ వారి కొక మెమొరాండం అందజేస్తూ రాజమండ్రి ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అనువు గోదావరి నదిపై రెండవ రైలుబ్రిడ్జితోపాటు రోడు బ్రిడ్జి ఎర్పాటు కూడా కావాలని రాజమండ్రికి దగరగా నున్న విమానాశ్రయాన్ని ఉపయోగంలోకి తేవాలని రాజమండ్రి నుండి ప్రత్యేక రైల్వే బ్రాంచీగేరు సౌకర్యం అవసరమని కోరారు

తరువాత ఈ బృందంవారు ధవళేశ్వరంలోని కొన్ని పరిశ్రమలనుకూడా సందర్శించారు

రాజమండ్రి అల్యూమినియం పోత పాత్రలు, రేకు పాత్రలు తయారుచేయడంలో చిరకాలంగా ప్రసిద్ధి చెందింది. అలాగే భారతదేశం మొత్తంమీద అనేక రకాల మూసల తయారీకి ఏకైక ప్రధాన కేంద్రంగా పేరొందింది. అందులో ఇటీవల విదేశీ మూసల దిగుమతిని ప్రభుత్వం రద్దుపరచిన కారణంగా రాజమండ్రి పట్టణంలో 200 ఇళ్ళలో మూసల వరకు తయారు చేయడం జరుగుతోంది

అయితే పై మూసలతయారి వ్యాపారులు అనేక క్రమలకోర్కె సౌన్యమైన మూసలతయారీకి ఎంతగానో కృషి చేస్తున్నారు అయినా అనేక సాంకేతిక లోపాలవల్ల ఆశించినంత నాణ్యము ను తీసుకురాలేక పోతున్నారు పై మూసల పారిశ్రామికదారులకు సాంకేతికంగా ప్రభుత్వం ఇవ్వవలసిన సహకారం ఎంతగానోవుంది.

అలాగే అల్యూమినియం పరిశ్రమకుకూడా ప్రభుత్వం సాంకేతిక సహకారం ఇవ్వవలసిన అవసరంకూడావుంది అల్యూమినియం పారిశ్రామికదారులతోపాటు ఒక సహకార అల్యూమినియం ఫ్యాక్టరీ దినదినాభివృద్ధిగా నడుస్తుంది.

అలాంటపుడు పై పారిశ్రామిక బృందం వారు పై రెండు పరిశ్రమల శాఖలకు వివిధ కేంద్రాలను పరిశీలించి వాటి అభివృద్ధికికూడా తగు పరిశీలన చేసివుండవలసింది అయితే ఈ పరిశీలక బృందం వారికి పై రెండు పరిశ్రమలను గురించి అధికారులు అసలు దృష్టికే తీసుకురాలేదో ప్రభుత్వ దృష్టిలో పై పరిశ్రమలు లేవో తెలియదు

ప్రభుత్వం ఈ పరిశ్రమలను కూడా పరిశీలించనేని ఏనికి ఆధునిక సాంకేతిక సహాయం తదితర సహకారాలను అందిస్తే ఆపరిశ్రమలు భారతదేశంలోనే ఒక ప్రధాన పాత్ర వహించగలవు. (వి వి)

బంజరుదార్లచే పట్టా దరఖాస్తులు

అమ్మంగి మార్చి 10

అమ్మంగిజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ సుంకిత రామారావు ఇంకుడు సాగుదార్లచే పట్టాలకు దరఖాస్తులు వేయించడం త్వరలో జరిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు

గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు ఐదుగురు పడివున్న భూములను తమ తమ కుటుంబమంతా ఎంతో శ్రమపడి సంవత్సరాలనుంచి దున్నుతూన్నారు. రెండవపైపున ప్రభుత్వంచే విదించబడిన కౌవాలులు (పెనాల్టీలు) కూడా చెల్లించుకుంటూన్నారు

అట్టిభూముల పట్టాలకొరకు ఎంతో కాలంనుంచి ఆందోళన చేయుచున్నారు ప్రభుత్వం పట్టాల బాగ్దానం చేయలేదేగాని ఇవ్వడ లేదు. ఎన్నో వర్గాయములు పట్టాలకొరకు దరఖాస్తులుకూడ పెట్టుకోవటమైనది

ఇటీవల ప్రభుత్వం జి. వో యం యస్ నెం 1406 రెవెన్యూ 25-7-1958 న సవరించుతూ జి. వో యం. యస్ నెం 1395 3 9 1964 జారీచేస్తూ గైరాన్ భూముల రిజర్వేషను శాఖ సూటికి 10 వంతులనుండి 5 వంతులకు తగ్గిస్తూ మిగులు భూములకు పట్టాలు ఇవ్వబడునని ఆర్డరు జారీ చేసింది.

దీనివలకారం పేదలైన ఐదు సాగుదార్లు పట్టాల కొరకు దరఖాస్తులు ప్రొసీడింగు పాస్ అయినకూడ జతచేస్తూ ఒక రూపాయి కోర్టు ఫీస్టాంపుకూడాఅతికించి ఇవ్వటంజరుగుతున్నది.

పై జి వో ప్రకారం ఐదు సాగుదార్లందరిచేత ఇంకా మిగిలివున్న దరఖాస్తులను వెంటనే తమ తమ తహశీలు కార్యాలయంలో పెట్టేటి ఈ కార్యక్రమము పూర్తి చేయాలని కార్యకర్తలకు నూతన పట్టా దరఖాస్తులపై అనవసర కాలయాపన చేయకుండా పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను

కాంపౌండర్ల వేతన పరిశీలన

గుంటూరుజిల్లా కాంపౌండర్ల సభ డిమాండు

మంగళగిరి మార్చి 7

గుంటూరుజిల్లా గవర్నమెంటు హాస్పటల్స్ కాంపౌండర్ల సమావేశం మంగళగిరిలో నేటి మధ్యాహ్నం శ్రీయం. దక్షిణామూర్తి (గుంటూరు జిల్లా యస్ జి. వో అసోషియేషన్ కార్యదర్శిగారి అధ్యక్షతన జరిగింది శ్రీ పి అల్లసింగరాచార్యగారు. సమావేశం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించి సభికులకు స్వాగతంచెప్పారు

సమావేశంలో ప్రభుత్వ ఆస్పత్రులలో పని చేసే కంపౌండర్లు పడుతున్న ఇబ్బందులను గురించి ఆ ఇబ్బందులను తొలగించటానికి చెయ్యవలసిన కృషిని గురించి శ్రీ పి హెచ్ జాన్ రూథర్ శ్రీ పి కోదండరామాచారి శ్రీ పి రామారావు శ్రీ పి. ఆంజనేయమూర్తి గార్లు మాట్లాడారు

తరువాత ఈ దిగువ తీర్మానాలు మెమొరాండం రూపేణా ప్రభుత్వానికి పంపటానికి నిర్ణయించారు

కంపౌండరు ఉద్యోగంలో ప్రవేశించినదగ్గర నుండి ఉద్యోగ విరమణ చేసేవరకు ఎటువంటి ప్రమోషనులేని ఉద్యోగం దేశం మొత్తంలో ఇదొక్కటే. ఇది చాలా అన్యాయము కనీసం అయిదు సంవత్సరాలపైన సర్వీసువున్నవారిని అంతకు తక్కువ సర్వీసు వున్నవారిని ఎస్టు గ్రేడు సెకండుగ్రేడు అనే పద్ధతిలోనున్నా ఎడదీసి ప్రమోషను పద్ధతి ఏర్పాటు చెయ్యాలి ఆల్ యిండియా హెల్త్ కౌన్సిల్ 1954 సం॥ లో చేసిన తీర్మానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న ప్రకారం కాంపౌండర్లను పార్మసిస్టులుగా మార్చుతూ వేతనం రు 130 లు నుండి 240 రూ వరకు అమలుజరపాలని ఒక తీర్మానం చేశారు

ఆస్పత్రులలో పనిచేసే ప్రతి ముగురు కాంపౌండర్లకు ఒక సీనియర్ కాంపౌండరు పోస్టును కాంక్షను చెయ్యాలన్నారు

కొత్తగా సర్వీసులో చేరినవారికి పది సంవత్సరాల సర్వీసు వున్నవారికి హోదాలో ఎటువంటి వ్యత్యాసములేదు అందువల్ల సీనియర్ కంపౌండర్లకు అన్యాయం జరుగుచున్నది అందువల్ల ప్రమోషన్ పద్ధతి అమలు జరపాలన్నారు

ప్రభుత్వం ఎన్ని పేకమీషనులు నియమించినా కాంపౌండర్ల వేతనాలలోను పని పద్ధతులలోను ఎటువంటి మార్పు కనిపించడంలేదని కనక క్రొత్తగా నియమిస్తున్న పేకమీషను అయినా కాంపౌండర్ల వేతనాలు పని పద్ధతులు సమగ్రంగా పరిశీలించి వారైన వేతనాలు నిర్ణయింపబడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

శ్రీ ముక్కామల శ్రీరామశాస్త్రి మృతి

అంబాజీపేట మార్చి 10

తూర్పు గోదావరిజిల్లా ముంగండ గ్రామములో స్థానిక కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ ముక్కామల శ్రీరామశాస్త్రి ఇటీవల మృతి చెందారు 1930 నుండి స్వాతంత్ర్యోద్యమంతో వీరికి సంబంధముంది తీయనకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు. (పి. వి.)

దాబూరు గ్రామంలో అగ్నిప్రమాదం

రాపూరు మార్చి 8

నెల్లూరుజిల్లా దాబూరు గ్రామంలో నిన్న అగ్నిప్రమాదం జరిగి రెండు పూరిపాకలు కాలిపోయినాయి ఒక పాకలోని వస్తువు కాలిపోయింది వేరొక పాకలో చిక్కుకునివున్న శ్రీమతి దుంపా సుందరమ్మగారిని దాబూరు బోర్డుస్కూలు హెడ్ కానిసేబులు షేక్ బాబా యిమాం స్కూలు మాస్టరు షేక్ ఖాసిం షేక్ బాషా అనేవారు బయటకు తీశారు ప్రమాదకరమైన కాలువులతో అసమ నెల్లూరు అమెరికన్ అనువత్రికి చేర్చబడింది.

కారైకుడిలోని ఎంట్రెన్స్ - కెమికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటును ఆ మూడుమూల నుంచి మద్రాసుకు మార్చాలని ఏ ఎస్ ఐ ఆర్ మూడవ పునరాలోచనసంఘం సిఫార్సు చేసింది.

సభలు-సమావేశాలు

తూర్పు గోదావరి జిల్లా యువజన సంఘం వర్కింగ్ కమిటీ సమావేశం మరియు జిల్లా యువజన పబ్లికమిటీ సమావేశం 14 3-65 ఆదివారం ఉదయం 10 గంటలకు రాజమండ్రిలో శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో జరుగును

* * *

ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ అండ్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ కమిటీ సమావేశం యీనెల 13 14 తేదీలలో రాజమండ్రి బ్రాంచి ఆఫీసులో జరుగుతుంది యీ సమావేశానికి కమిటీ సభ్యులు ఆహ్వానితులు తప్పక రావాలని ప్రార్థన.

* * *

ఈనెల 16 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి రైతు కార్యకర్తల సమావేశం విజయవాడలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది

విద్యాస్థాయి అభివృద్ధికై మార్గాల అన్వేషణ

నర్సాపురంలో పురప్రముఖుల, అధ్యాపకుల సమావేశం

నరసాపురం మార్చి 10

నర్సాపురం థియొసాఫికల్ లాడ్జ్ అఫ్ సర్వీస్ ఆధ్వర్యాన ఈనెల 6 వ తేదీన నగర ప్రముఖులూ స్థానిక పాఠశాలల కాలేజీల అధ్యాయులూ లెక్చరర్లు ప్రైలర్ హైస్కూలులో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి అన్ని దశలలోనూ విద్యాస్థాయిలను వృద్ధిపొందించే దుండుకు మార్గాలు పద్ధతులూ గురించి చర్చించారు సమావేశానికి శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం బి ఏ (ఆనర్సు) బి. ఎల్ (అడ్వకేట్) అధ్యక్షత వహించారు

ఈ దిగువ సమస్యలపై గట్టి కృషిచేసేందుకు సమర్థవంతమైన పేరెంట్స్ అసోసియేషన్‌ను ఎన్నుకొనేటందుకు సభలో నిర్ణయం జరిగింది.

విద్యార్థులలో యోగ్యత క్రమశిక్షణ వృద్ధి పొందించాలి

ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్య క్రమాన్ని సవరించాలి

అన్ని విషయాలలోనూ విద్యార్థి స్థాయిలో గుణాత్మకమైన అభివృద్ధిని తీసుకు రావాలి

బోధనావృత్తిలోకి సమర్థులైన విద్యార్థుల్ని ఆకర్షించేటందుకు మార్పులు చెయ్యాలి

పిల్లల విద్యావిషయంలో తల్లి దండ్రుల బాధ్యతగురించి

యస్. జి. వో. సభ

విజయనగరంలో

విజయనగరం మార్చి 8

విజయనగరం యస్ జి వో సంఘం ఆవరణలో నిన్న వార్షికసభ జరిగింది సభకు శ్రీ ఎ. ప్రకాశరావు అధ్య

ప్రజాస్వామ్య వ్యతిరేక లక్ష్యాలనుకప్పిపుచ్చుకోడానికి జరిపిన దుష్టచర్య

పోటీపార్టీ నాయకుల నిర్బంధంపైహిరేన్ విమర్శ,

న్యూఢిల్లీ మార్చి 11

పోటీ కమ్యూనిస్టుల వల్ల దేశానికి ఏదో పెద్ద ప్రమాదం వస్తుందని ప్రభుత్వం చేసిన ప్రకటన వచ్చిమోసం తన ప్రజాస్వామిక వ్యతిరేక లక్ష్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఒడిగట్టిన దుశ్చర్య ఇది పోటీ కమ్యూనిస్టుల్ని అరెస్టుచేసి వారివల్ల దేశానికి ప్రమాదంవచ్చి పడుతుందని ప్రచారం చేయటంద్వారా కేరళ ఓటర్లను తమ పార్టీ వైపు తిప్పుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించింది కాని ప్రభుత్వం మాటల్ని కేరళ ప్రజలు నమ్మలేదు"అని పోటీ కమ్యూనిస్టుల డిటెన్షన్ పై నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ విమర్శించారు

నందా చెప్పిన ప్రతిమాటకు తలలూపే బాక్సు కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదు లు మినహాయించితే మెడమీద తలవున్న ఏవ్యక్తీ ప్రభుత్వం చెప్పే వాదనను నమ్మడు అని ముఖర్జీ అన్నారు

ముఖర్జీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

గుర్తించబడిన ఒక పక్షం వస్తుంటే అందరూ ఒక్కసారిగా వణికిపోవటం అన్నదే అవకాశాన్ని కోల్పోయారు. శ్రీ ఎకె గోపాలన్‌కూడా వారిలో వున్నారు

ఎకె గోపాలన్ పెకింగ్ అనుకూల కమ్యూనిస్టనని ముద్ర వేశారు అయినప్పటికీ వ్యతిరేక అని అన్నారు దేశ ద్రోహి అని వర్ణించారు.

ఈ దేశంలో ఏమి జరుగుతుందో కాస్త తెలపమని అలా అన్నవారిని కోరుతున్నాను. భారతదేశం ఇప్పుడేమయినా యుద్ధంలో మునిగి తేలుతున్నదా? నందాగారు ఏదయినా విప్లవాన్ని నడుపుతున్నారా? అందు కాయనకు విశేషాధికారాలా ఏమైనా కావాలా?

అటువంటిదేమీ లేదు. ఒరిస్సా రాజకీయ కవలల (మిత్రా సట్నాయక్‌ల)వ్యవహారంలో నందా ఆయన మిత్రులు మునిగి తేలుతున్నారు

విచారణ లేకుండా అరెస్టు చేయడం అనేది ప్రజాస్వామికసంప్రదాయాలన్నింటికీ విరుద్ధం

పాకిస్తాన్ గూఢచారులుగా పనిచేస్తున్న భారతీయుల్ని ప్రభుత్వం అరెస్టుచేసి కోర్టు ముందుంచింది కాని పోటీపార్టీ డిటెన్యూల విషయంలో అటువంటి ఉదంతం ఒక్కటీ ఉదాహరణకయినా లేదు

పోటీ కమ్యూనిస్టులలో మాకు తీవ్ర విభేదాలున్నాయి వారు పార్టీనుండి చీలిపోయారు కాని వారిపై అధికార దుర్వినియోగాన్ని అన్యాయంగా ఖండించుతాం

శ్వేత పత్రంలో చేసిన ఆరోపణలు చాలా అస్పష్టంగా వున్నాయి ఎంతమంది డిమాండ్ చేసినా చైనా బ్యాంకులో ఎక్కౌంటు ఉన్నవారి పేర్లను ప్రభుత్వం ప్రకటించటంలేదు

చైనా దురాక్రమణకు వీలుగా దేశంలో క్లిష్ట పరిస్థితుల్ని సృష్టించదలచినందువల్ల ఇలా అవసరమయితే కాల్చి చంపండి. అలా చేయకుండా అనిర్దిష్టమైన అస్పష్టఆరోపణలు చేసి ప్రచోదనంలేదు అందువల్ల కేరళలో మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి పోటీ పార్టీ వారిని ఎదుటచేయండి. ఒరిస్సా పైపుమంది కాస్త మంది గాని ప్రారంభమయ్యింది. అ గారిని కేరళకు కూడా వీయనివ్వండి.

శ్రీ విద్యాధరబాబు (కాంగ్రెస్) మాట్లాడుతూ హోంమంత్రి పక్క ముందుంచిన శ్వేత పత్రం పోటీ కమ్యూనిస్టులు దేశ ద్రోహం అనటానికి తిరుగులేని సాక్ష్యమని అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం నాజీ యుద్ధ నేరస్తుల్ని విచారించడానికి ఏర్పాటుచేసి నటువంటి ప్రత్యేక కోర్టులను వీరిని విచారించడానికి ఏర్పరచాలని అన్నారు

1962 లో అరెస్టుచేసిన కమ్యూనిస్టుల్ని తిరిగి విచారిస్తేదాం పొరబాటని కూడా అన్నారు

కేరళ ఎన్నికల్లో నంబూరిపాడ్ అనుకరణ కమ్యూనిస్టుపార్టీని ద్రోహులపార్టీ" అని ఇప్పటంచినట్లు తిడితే ఇక్కడ శ్రీ సుబ్రమణ్యన్ స్వామి సమర్థించటం ఆశ్చర్యకరంగా వుందన్నారు.

1964 ఆగస్టు 27 దేశభక్తిమానిని" స్థితిలో నంబూరిపాడ్ వ్యాసం చదివిన తర్వాత పోటీ కమ్యూనిస్టుల్ని వదలిపెట్టడానికి ఎవరూఅంగీకరించరని అన్నారు

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పి కె దేవ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ దర్యాప్తు సమర్థించాడు

శ్రీ డి బట్టాచార్య (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ పోటీ కమ్యూనిస్టులు చైనా అనుకూలకనటం అబద్ధమని అన్నారు

పోటీ కమ్యూనిస్టుపార్టీపై నిషేధం విధించాలని ప్రకటించారాస్త కోరారు. పోటీ కమ్యూనిస్టులకు చైనా నుండి పెద్ద ఎత్తున డబ్బు వస్తున్నదన్నారు.

శ్రీ మధులిమాయే మాట్లాడుతూ చైనాదురాక్రమణ పూర్వం భారత ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విధానాన్నే ఇప్పటికీ పోటీ కమ్యూనిస్టు పార్టీ వారు అనుసరిస్తున్నదని, అలా అన్నందు ప్రభుత్వ వారిని చైనా ఏజంట్లుగా ఎలా నిందించ గలదని ప్రశ్నించారు.

అత్యవసర పరిస్థితి లేకపోయినా దేశ రక్షణకుసంబంధించిన ప్రభుత్వం అమలుజరుపుతున్నదని ప్రజలు అనుకున్నప్పుడు వున్న సంగతి శ్రీ నందాకు తెలుసునని అవకాశం తక్కిలే ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం పనికట్ట గలరని కేరళలో అదే జరిగినదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఎస్ పి దత్తీ ప్రసంగిస్తూ గత సెప్టెంబరునెలలో పార్లమెంటు సమావేశం జరిగినదనీ అయినప్పటికీ పోటీ కమ్యూనిస్టుపార్టీ జరిపే జాతీయ వ్యతిరేక కార్యకలాపాలను గురించి ఒక మాటకూడా ప్రభుత్వం పార్లమెంటులో ప్రస్తావించలేదనీ దీనినిబట్టి పార్లమెంటుపట్ల ప్రభుత్వానికి ఎంతటి చులకన భావం వున్నదో వ్యక్తమవుతున్నదని విమర్శించారు.

తొగట కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ పీపీ

పబ్లిక్ రంగం పరిశ్రమల లాభాలు

లోక్‌సభకు సమర్పించిన నివేదికలో వివరాలు

న్యూఢిల్లీ మార్చి 10

పబ్లిక్‌రంగంలో 1780 కోట్ల పెట్టుబడితో స్థాపించిన 61 పారిశ్రామిక సంస్థలలో 48 పారిశ్రామిక సంస్థలు 1963-64 లో లాభాలు ఆర్జించినవి ఇలా లాభాలుఆర్జించిన పరిశ్రమల పెట్టుబడి మొత్తం 579 కోట్లు

పబ్లిక్‌రంగంలో పరిశ్రమలు పనిచేస్తున్న తీరును వివరిస్తున్న నివేదికను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్‌సభకు సమర్పించారు

పబ్లిక్ రంగంలోని పెట్టుబడులలో దాదాపు సగం-804 కోట్లు బిలాయ్ దుర్గాపూర్ కర్మాగారాల నిర్మాణానికి వెచ్చించబడింది ఈ కర్మాగారాలపై లాభాలు రావడం ఇకా ఆరంభం కాలేదు

లాభాలు ఆర్జిస్తున్న 49 పరిశ్రమలు 10 శాతం మొదలు 83½ శాతం వరకు డివిడెండ్లు ప్రకటించినవి వని దానికితోడు మూడవ ప్రణాళికను ఈ పరిశ్రమలు 61 కోట్లు వనరులు చేకూర్చి పెట్టినవని ఆ నివేదికలో వివరించాడు.

లావోస్‌లో నేలకూలిన అమెరికా హెలికాప్టర్

వియన్‌కాంగ్ మార్చి 11

లావోస్‌లో అమెరికన్ హెలికాప్టర్ విమానం కూలి ఒక అమెరికన్‌తోసహా మొత్తం ఐదుగురు మరణించారు

ఏదోఒక కాంగ్రెసేతర మంత్రివర్గానికి మద్దతు

పోటీపార్టీ ఆలోచనలో వున్నదని శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం మార్చి 11

తమకు మంత్రివర్గం యేర్పాటు చేయడానికి వీలు ఇవ్వకపోతేఏదోఒకకాంగ్రెసేతరమంత్రివర్గానికి మద్దతుయిచ్చేవిషయంలో పరిశీలిస్తున్నట్లు కేరళ రాష్ట్రంలో రాష్ట్రపరిపాలనను అంత చేయడానికి పోటీ కమ్యూనిస్టుపార్టీ ఉపయోగిస్తుందని శ్రీఇఎంఎస్ నంబూద్రిపాద్ జ్యోతిబాసులు నేడొక పత్రికా గోష్ఠిలో తెలియచేశారు.

యస్ యస్ పి మంత్రివర్గాన్ని యేర్పాటుచేస్తే సహకారాన్ని ఇవ్వడానికిగల అవకాశాలను గురించి తమ పార్టీ ఆలోచిస్తుందనిగూడా వారుఆ ప్రకటనలో అన్నారు

వివిధ జిల్లాలలో పోటీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు రాసిన పత్రాలుగా ఎన్నికైన 40 మందిలో డిటెన్యూలు కాని 11 మంది పత్రులు మార్చి 13 న ఎర్నాకులంలో జరుగనున్న సమావేశానికి హాజరుకానున్నారు ఈ సమావేశానికి జ్యోతిబాసు హాజరవుతారు.

ఈ సమావేశంలో కేరళలో రాష్ట్రపతి పరిపాలనను అంత మొందించడానికి తగిన అవకాశాలను గూర్చి చర్చిస్తారు

"మా సాధారణ అవగాహన సమావేశంలో నిర్ణయించబడుతుంది" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

ప్రభుత్వం యేర్పరచమని గవర్నరు మొదట తమకు ఎలాంటి ఆహ్వానాలను పంపలేదు మేము మా సహచరులతో ప్రభుత్వం యేర్పాటు చేయడానికి డిటెన్యూలను విడుదల చేయవలసి వుందనీ ఈ విషయమే లక్ష్యంగా తీసికొని మేము మా కోర్కెలను రూపొందిస్తామని శ్రీ జ్యోతిబాసు తమ ప్రకటనలో అన్నారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంమీద కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవంలేదని డిటెన్యూ సమస్యలో తేలిందని అందువల్ల రాష్ట్రపతి పరిపాలనను అంతం చేయడానికి మంత్రివర్గాన్ని యేర్పాటు చేయడానికి ఇంకా అవకాశాలను మేము ఉపయోగించు కోవలసి వస్తుందని ఆ ప్రకటనలో తెలిపాడు ఈ లక్ష్యంలోనే మేము ఎస్ ఎస్ పి వారితోనూ ముస్లింలీగ్ వారితోనూ సంధానాలు జరుపుతామని ఆయన అన్నాడు కమ్యూనిస్టులలో గూడా ఈ విషయాన్ని చర్చిస్తామని శ్రీ జ్యోతిబాసు తమ ప్రకటనలో అన్నాడు

తిరువనంతపురం కాంగ్రెస్ ముస్లింలీగ్ కలసి మంత్రివర్గం ఏర్పాటుచేయదలిస్తే వారికిచ్చే సహాయాన్ని గూర్చి తమపార్టీ ఆలోచించలేదనీ ఆ పార్టీలు మంత్రివర్గం ఏర్పాటుచేయదలిస్తే వారికి తమ సహకారాన్ని ఇవ్వేముందు వారేమి చేయదలచారో అడుగుపంపవలసి వుంటుందనీ శ్రీ జ్యోతిబాసు అన్నారు. డిటెన్యూల విడుదల విషయంపై కేరళ కాంగ్రెస్-ముస్లిమ్‌లీగ్‌ల వైఖరి యేమిటో తెలుసుకోవలసివుంటుందని గూడా ఆయన అన్నారు

తిరుగుబాటు కాంగ్రెస్ - లీగ్ మంత్రివరం డిటెన్షన్ తప్పని చెప్పగలదని అన్నాడు.

కానన్‌సభకు ఎన్నికైన డిటెన్యూల విడుదల కొరకై అందించిన ఆందోళనా పద్ధతులను ఎర్నాకులంలో జరిగే సమావేశంలో నిర్ణయిస్తామని కూడా పోటీ పార్టీ నాయకుడు అన్నాడు

ఎన్నిక కాబడినవారిని డిటెన్యూలుగా వుండడంవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య అవశేషాలను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం

భయం : భయం: అనే నినాదం చేస్తున్నవారిలో ప్రజాపోరాటపార్టీ చైనా ప్రమాదాన్ని గురించి హెచ్చరిస్తే తమను యుద్ధోన్మాదులుగా చిత్రించారని శ్రీ హెచ్ మి కాసర్ తన ప్రసంగంలో ఆక్షేపించాడు పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకులను కోర్టులలో విచారించాలని అయన కోరాడు.

పబ్లిక్ రంగంలో పరిశ్రమల లాభాలు

లోక్‌సభకు సమర్పించిన నివేదికలో వివరాలు

న్యూఢిల్లీ మార్చి 10

పబ్లిక్‌రంగంలో 1780 కోట్ల పెట్టుబడితో స్థాపించిన 61 పారిశ్రామిక సంస్థలలో 48 పారిశ్రామిక సంస్థలు 1963-64 లో లాభాలు ఆర్జించినవి ఇలా లాభాలుఆర్జించిన పరిశ్రమల పెట్టుబడి మొత్తం 579 కోట్లు

పబ్లిక్‌రంగంలో పరిశ్రమలు పనిచేస్తున్న తీరును వివరిస్తున్న నివేదికను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్‌సభకు సమర్పించారు

పబ్లిక్ రంగంలోని పెట్టుబడులలో దాదాపు సగం-804 కోట్లు బిలాయ్ దుర్గాపూర్ కర్మాగారాల నిర్మాణానికి వెచ్చించబడింది ఈ కర్మాగారాలపై లాభాలు రావడం ఇకా ఆరంభం కాలేదు

లాభాలు ఆర్జిస్తున్న 49 పరిశ్రమలు 10 శాతం మొదలు 83½ శాతం వరకు డివిడెండ్లు ప్రకటించినవి వని దానికితోడు మూడవ ప్రణాళికను ఈ పరిశ్రమలు 61 కోట్లు వనరులు చేకూర్చి పెట్టినవని ఆ నివేదికలో వివరించాడు.

సినిమాహాళ్ళలో నల్లులబాధ

విజయవాడ మార్చి 12

సర్వసాధారణంగా వేసవికాలంలో నల్లుల ఉధృతం పెరగడంగానే తగుదు ది ఇప్పటికప్పుడే విజయవాడలో వేసవి తీవ్రతను చవిచూస్తూనే వున్నాం. అయినా ఇప్పుడు కూడా సినిమా హాళ్ళలో నల్లులబాధ విపరీతంగావుంది రెండుగంటల పాటు వినోదంగా కాలక్షేపం చేద్దామని వచ్చిన ప్రేక్షకులు సినిమా కథలో లీనమై అనందించటానికి ఈ నల్లులపోటు అడ్డంగా వుంది. సినిమాహాలులో కూర్చున్నంతసేపూ ముళ్ళమీద కూర్చున్నట్లుంది ఎప్పుడు బయట పడదామా అనిపిస్తున్నది. ఈ పరిస్థితి ఒక్క విజయవాడ పట్టణానికే పరిమితం కాదుకూడా

ప్రజల పక్షమున్నంటి ధనంలో అతిస్వల్పాంశాన్ని ఇచ్చిపెట్టి సినిమాహాళ్ళ యజమానులు తమ హాళ్ళలో నల్లులను నిర్మూలించే మందులు చల్లిస్తుంటే ప్రేక్షకులు హాయిగా కాలక్షేపం చేయటానికి అవకాశం కల్పించవలసి వారవుతారు. (సి. వి.)

రైల్వే పద్దుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ మార్చి 11

1965 - 66 సంవత్సరపు రైల్వేపద్దులను ఈరోజు లోక్‌సభ ఆమోదించింది పద్దులు ప్రతిపాదించిన కోత తీర్మానాలను సభ నిరాకరించింది.

1965 66 సంవత్సరంలో రైల్వే ప్రయాణీకుల సౌకర్యాలకు సంబంధించిన అర్థిక పద్దులు 3 కోట్ల నుండి 4 కోట్ల వరకు పెంచబడినవి.రైల్వే మంత్రిత్వశాఖసహాయ మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ లోక్‌సభలో ఈ పద్దులమీద జరిగిన తర్కసమాధానమిస్తూ యీ ఆర్థిక పద్దులను ప్రయాణీకుల సౌకర్యలకు వినియోగిస్తామని అన్నారు ధనుష్కోటి దగర జరిగిన ప్రమాదంపై ఒక విచారణ సంఘాన్ని వేయాలన్న ప్రతిపక్ష సభ్యుని కోరికను శ్రీ సింగ్ విరాకరిస్తూ యీ విషయానికి సంబంధించిన రిపోర్టును ప్రభుత్వం సభలో వుంచిందని అందువల్ల అటువంటి కోరికను కోరవలసిన అవసరం లేదని చెప్పాడు

తర్క వందంద్యంలో మాతనంగా నిర్మించాలని సభ్యులు సూచించిన రైల్వే మార్గాల నిర్మాణ పథకాలను నాలుగవ ప్రణాళికలో చేర్చే విషయమై రైల్వేశాఖ పరిశీలిస్తుందని ఆయన అన్నాడు

శ్రీశైలం ప్రాజెక్టు పనికి ఆటంకం

విదేశీ ద్రవ్యమారకం కొరత కారణమని శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్ మార్చి 11

విదేశీద్రవ్య మారకం దొరకటంలో ఆలస్యం జరుగుతున్నందున శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకం కలిగిన మాటవాస్తవమేనని పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు

శ్రీ పి రాజగోపాల్ నాయుడు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని దేశాలనుండీ పెండరు పిలువబడినాయని అన్నారు వాటిపై ఇంకా తుదినిర్ణయంచేయలేదనీ ఈప్రాజెక్టును 12 కోట్లు వరకు విదేశీమారకం కావాలని అన్నారు

పెండర్ల నిర్ణయ లో జాప్యం జరగడంవల్ల డామ్ దగర మండి కార్మికుల్ని తిప్పి పంపుతున్నమాట వాస్తవం కాదా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య అగిడినప్రశ్నకు సమాధానమని మంత్రి జవాబు యిచ్చారు

రాతిడామ్ పని త్వరలో ప్రారంభం అవుతుందన్నారు

విదేశీ మారక ద్రవ్యం లోటువల్ల పోరంపాడు ప్రాజెక్టుపని ఆగిపోయి దని సికింద్రాబాద్‌నుండీ వెలువడే ఆంగ్ల దినపత్రిక వచురించిన వార్త యథార్థమేనా? అని శ్రీ పిల్లలమర్రి ప్రశ్నించాడు

ఆ వార్త పూర్తిగాబాటీ, విదేశీ మారకం అవసరమయినపుడు కేంద్రమే యిస్తుందనీ మంత్రి అన్నాడు

మరియు నిర్మాణానికి ఈ సంవత్సరం విదేశీ మారకం లభిస్తుందని అన్నారు 66 శత కోటి మనపుడుగల వీరు పనియోగానికి వీలుగా నాలవ సుదవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్టునని పూర్తచుకుంటని మంత్రివెప్పారు

నాగార్జునసాగర్ పనిని కేంద్రం చేపట్టే విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదని మరొక ప్రశ్నకు జవాబు యిచ్చారు

శ్రీశైలంవద్ద ఒక చిన్న విమానాశ్రయాన్ని నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం ముందున్నదని అన్నారు

సాగర్‌వద్దనుండి బెంగాల్ నిర్వాసితులు వెళ్ళిపోవడానికి కారణం

శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాద్ మార్చి 11

నిపుణులయినవారికి సరియైన పని ఇవ్వకపోవడం, కిందపర్చబడ నాగార్జున సాగరు డామ్ వద్దవున్న పశ్చిమ బెంగాల్ నిర్వాసితులు తిరిగి వెళ్ళిపోవడానికి కారణమని శాసనసభలో నేడు ప్రతిపక్ష సభ్యులు అన్నారు

శ్రీ రాజగోపాల్ నాయుడు అడిగిన ప్రశ్నకు రెవెన్యూ మంత్రి శ్రీ యస్ రామచంద్రారెడ్డి సమాధానం చెబుతూ 1964ఏప్రిల్ నెలలో రెండు దఫాలుగా వచ్చిన 500 కుటుంబాలలో 124 కుటుంబాలు మే నెలలో క్యాంప్ విడిచి వెళ్ళిపోయారని అన్నారు

వారు అలావెళ్ళిపోవడానికి కారణం ఏమిటని నల్లలమర్రి అడిగారు వారిలో చిన్నపిల్లలున్న వారికి క్వారీ పనియిచ్చినమాట నిజమేనా అని ప్రశ్నించారు నిర్వాసితులకు పూర్తి వేతనాలు ఇవ్వకుండా మేస్త్రీలవారికి దక్షరచినమాట వాస్తవమా? అని కూడా ప్రశ్నించారు

కిందపర్చబడ వంటి దేమీ జరగలేదని మంత్రి అన్నారు. వారక్కడ తాత్కాలికంగా వున్నందున ఉన్న పనేదో ఇవ్వడం జరిగిందన్నారు

ఈ విషయంలో ఇబ్బంది అధిక పని కారణంగా ఆ నిర్వాసితులు క్యాంప్‌నిడిచి వెళ్ళిపోయారన్నారు అల్లాబాద్ జిల్లాలో పీకికి స్థిరపురాలాసం కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు.

ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసు ఏర్పాటు

రాజ్యసభలో తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ మార్చి 11

ఇండియన్ అగ్రికల్చర్ సర్వీసు ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసులను ప్రారంభించేందుకు నేడు రాజ్యసభలో అధికార తీర్మానం ప్రవేశపెటబడింది

రాజ్యాంగం 312 వ నిబంధనక్రింద హోం మంత్రి శ్రీ నందా ఈ తీర్మాన ప్రతిపాదనకు నోటీసు యిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సర్వీసులుగా ఈ రెండు సర్వీసులను రూపొందించడం ఈ సర్వీసులలో రిక్రూట్‌మెంటును ఉద్యోగుల సర్వీసు పరిస్థితులను క్రమబద్ధం చేయడం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరమని ఈ తీర్మానం చెబుతూ వుంది

సాధారణవిద్యా సాంకేతిక సర్వీసుకూడా ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసుకువర్తిస్తుంది

బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

న్యూఢిల్లీ మార్చి 11

నాలగవప్రణాళిక కాలంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని తాత్కాలికంగా కోటి 25 లక్షల టన్నులుగా నిర్ణయించామని అయితే దీనినింకా భాగస్వర్యలేదని ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రకటించారు.

ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు

రాష్ట్రాని కొకటి చొప్పున స్థాపించడానికి రష్యా సిద్ధం

మాస్కో మార్చి 12

భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోను ఆదర్శ వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సహాయ పడగలమని సోవియట్ ప్రభుత్వం వాగ్దానంచేసింది

ప్రతి రాష్ట్రంలోను అత్యంత ఆధునిక మైన ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలను స్థాపించడం భారతదేశంలో వ్యవసాయాభివృద్ధికి ఆధారంగా కోహదకరం కాగలదని సోవియట్ భావిస్తున్నది.

ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడానికి అవసరమైన యంత్రాలు సాంకేతిక పరిజ్ఞానం తదితర సహాయాన్ని సమకూర్చడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నది

ఇ తకు ముందు హూవర్‌మీర్‌లో సోవియట్ సహాయంతో నెలకొల్పిన వ్యవసాయ క్షేత్రం చూచిన సోవియట్ యూనియన్ నిర్మించగలదు

గోదావరి బ్యారేజీ నిర్మాణ సమస్యపై నిపుణుల కమిటీ

న్యూఢిల్లీ మార్చి 11

గోదావరి నదిపై బ్యారేజీని నిర్మించాలా వద్దా అనే విషయం గురించి ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకుగాను ఒక నిపుణుల కమిటీని నియమించటం జరిగినది శ్రీ కె ఎల్ రావుగారు నేడిక్కడ జరిగిన ఆంధ్ర పార్లమెంటుసభ్యుల సమావేశంలో తెలియజేశారు

తుంగభద్ర హై లెవెల్ కెనాల్ పథకం మొదటిదశ త్వరితంగా సాగేటు లభి చినట్లయితే1966 జూలైనాటికి లక్ష ఎకరాలకు నీరు లభ్యం కాగలదని తెలిపారు మరో 2 సంవత్సరాల్లో మొత్తం 1 లక్ష 90 వేల ఎకరాలకు నీరు లభ్యం కాగలదు అన్నారు పథకం లో మొదటిదశ పూర్తయితే తుంగభద్రనదిపథకపు ప్రారంభితటం జరుగుతుందని చెప్పారు

నిర్మాణం చేయుటాయే ఉత్తర దక్షిణ కాలువల ద్వారా కడపజిల్లాలోని పంటభూములకు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు

నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం పని అభివృద్ధి ఎట్ల తమ సంతృప్తిని వెలిబుచ్చారు

రైల్వే కార్మికులకు వాటిల్ మొండిచేయి

వేజ్‌బోర్డు ఏర్పాటు చేయకక్కరలేదని జవాబు

న్యూఢిల్లీ మార్చి 12

రైల్వే కార్మికులు ఉద్యోగులు ఇప్పటికే చాలా హేమ్యు సౌకర్యాలను పొందుతున్నారని అందుచేతవారికిఎత్తేశ వేతననిర్ణాయకసంఘాని నియమించవలసిన అగత్యం ఏంత మాత్రం లేదన్న నిరయానికి ప్రభుత్వం వచ్చినదని రైల్వే శాఖ మంత్రి శ్రీపాటిల్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

దేశంలోని లక్షు పరిశ్రమలేమీ మూడ ఇనుము కొరత కారణంగా మూతపడే పరిస్థితి తాము కలగనియుమని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి ఎన్ సింగ్ శ్రీ పి సి శర్మ తదితరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ పేర్కొన్నారు

లక్షు పరిశ్రమలకు మూడ్రనుము కోటాను ఇటీవల పెంచినట్లుగా కూడాఆయన తెలిపారు

జెక్ సహాయంతో రెండు యంత్రపరికరాలకర్మాగారాలు

రాజ్యసభలో శ్రీమిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 11

జెకోస్లొవేకియా సహాయంతో రెండు యంత్రపరికరాల ఫ్యాక్టరీలను పబ్లిక్‌రంగంలో నిర్మించాలని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ యస్ పి చౌదరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర పరిశ్రమల ఉపమంత్రి నిరూపమిశ్రా రాజ్యసభలో తెలియచేశారు. ఈ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలను నిర్మించేందుకు స్థల నిర్ణయం ఇంకా చేయలేదు అయితే యీ విషయం మీద జెక్ ప్రతినిధులతో చర్చలు సాగుతున్నాయి

పబ్లిక్ రంగంలో ట్రాక్టర్లు

భారత దేశంలో ట్రాక్టర్లను తయారు చేయడానికి పబ్లిక్ రంగంలో మూడు కర్మాగారాలను నిర్మించాలని నిర్ణయం తీసుకోబడింది అని శ్రీ మిశ్రా రాజ్యసభకు తెలియచేశారు. పోలియట్ యూనియన్, జెకోస్లొవేకియా ఫ్రాన్సు కలసికట్టుగా యీయంత్రాగారాల నిర్మాణానికి సహాయం చేస్తాయని విషయం సభ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ మిశ్రా చెప్పారు.

ఒక యంత్రాగార నిర్మాణాన్నిగురించి రిపోర్టు ప్రభుత్వానికి అందిందని మిగతారెండు యంత్రాగారాలనిర్మాణవిషయంలో ప్రభుత్వానికి రిపోర్టులుఇ దవలసి ఉందనీ ఆయనఅన్నారు

తృతీయ ప్రణాళికలో సాలీనా 10 వేల ట్రాక్టర్లను ఉత్పత్తి చెయ్యాలన్న లక్ష్యం వుందని, దక్షుద్రప్రణాళికలో సాలీనా 40 వేల ట్రాక్టర్లను ఉత్పత్తిచేయవలసివుందనీ ఆయన అన్నారు ప్రస్తుతం సాలీనా 11 వేల ట్రాక్టర్లనుఉత్పత్తి చేయడానికి మాత్రమే రైలెన్సు వుందని గూడా శ్రీ మిశ్రా చెప్పారు

శిశు ఆహారోత్పత్తి

తతుర్థ ప్రణాళికలో 12000 టన్నుల శిశు ఆహారోత్పత్తి చెయ్యవలసి వుందని ప్రణాళికసంఘం నిరయించిందని శ్రీ మిశ్రా అన్నారు శిశు ఆహారోత్పత్తిని 7500 టన్నులు కావలసి వుందని అయితే 6500 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నదనిగూడా ఆయన తెలియజేశారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

జూన్ 17 వ తేదీని

లండన్ మార్చి 11

కామన్వెల్తు ప్రధానుల సమావేశం జూన్ 17 25 తేదీలలో లండన్‌లో జరుగుతుందని నేడిక్కడ బ్రిటిష్ ప్రధాని కార్యాలయంనుండి అధికార ప్రకటన వెలువరించింది.

ఇతర కామన్వెల్తు దేశాల నుండి బ్రిటన్‌కు వలస రావడం, రొడీషియా పోర్టుగర్ దక్షిణాఫ్రికా మొదలయిన సమస్యలు చర్చకు వస్తాయని అనుకుంటున్నారు. అగ్నేయాసియాలో శాంతిని నెలకొల్పడం కూడా చర్చకు వస్తుందనుకుంటున్నారు

కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం

శాసనసభలో శ్రీ గిరిప్రసాద్ విమర్శ

హైదరాబాద్, మార్చి 11

నేడు ప్రదేశ్ శాసనసభలో కార్మిక పక్షపై చర్చసాగింది. కార్మికులకనీసవేతనాల కమిటీల పనిగురించి కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ నల్లమల గిరిప్రసాద్ ప్రస్తావించి, సుమారు 18 పరిశ్రమలకు 1957-59 లో తాం కమిటీల నియమించబడినాయని నివేదికలు చేయడానికి కమిటీలకు రెండుమూడు సంవత్సరాలు పట్టిన దానిపై తుది నిర్ణయాలు చేయడానికి ప్రభుత్వానికి ఇంకొక రెండు సంవత్సరాలు పడుతున్నదని విమర్శించారు.

(వీరి ప్రసంగాన్ని నిన్న కొంతవరకు ఇచ్చాము —సం॥)

ప్రభుత్వ నిర్ణయం వెలువరించ అమలు జరగడం ప్రారంభం అయ్యేనాటి వరకువరకూ కమిటీలు వేసిననాటి నివేదికలు అమలు జరిపేనాటివరకూ పొందనుండటం లేదని చెప్పారు

ఆయ నింకా యిలా అన్నారు

ఈ కమిటీలు నివేదికను చేసిన కనీస వేతనాలు 1.25 పైసలకు మించినప్పుడూ లేవు సమాన పని సమాన వేతనం అనే సూత్రాన్ని అందరూ గుర్తించినా ఈ కమిటీలు పురుషుల కంటె స్త్రీలకు తక్కువ వేతనాల నివేదికలు చేశాయి పైగా మనం పోలిస్తున్న గమ్యంవైపు పురోగమిస్తున్నామని మన త్రుటి చెబుతారు

సాధారణంగా కనీస వేతనాలను 5 సంవత్సరాలలోపు మార్చమని డిమాండ్ చేయడానికి వీలులేదు కాని పరిస్థితులు మారినయనుకున్నపుడు ప్రత్యేక దత్తం ద్వారా కనీస వేతనాలను మార్చవచ్చు

గత 5 సంవత్సరాలలో ఆరక పరిస్థితులు కీడించాయి వాటిలో పెద్ద మార్పొచ్చింది దాని ప్రభుత్వం కనీస వేతనాలను మార్చకపోవడం ఆశ్చర్యకరం. ఇప్పటికయినా ప్రభుత్వం ఈ

బాజాజ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
130, కామింగ్ స్ట్రీట్
కలకత్తా

జూన్‌లో చౌ-ఎన్‌లై పాకిస్తాన్ సందర్శన

కరాచీ మార్చి 11

వచ్చే జూన్ మాసంలో ఆర్జెన్స్‌లో జరగనున్న ఆఫ్రో- ఆసియా దేశాల మహాసభకు హాజరయ్యేప్పుడు పాకిస్తాన్ లో పర్యటించడానికి చైనా ప్రధాని చౌ ఎన్ లై నిశ్చయించారు

చైనాలో పర్యటనపూర్తిచేసుకొని అయూబ్ ఖాన్ పాకిస్తాన్ వెళ్ళబోయేముందు యీ విషయాన్ని పాకిస్తాన్ రేడియోకిచ్చిన ప్రకటనద్వారా చౌ-ఎన్‌లై తెలియచేశారు ఇరవ ఆసియా-ఆఫ్రికా దేశాలనుకూడా సందర్శిస్తానని ఆయన తన ప్రకటనలో తెలియచేశారు

పాకిస్తాన్‌ను సందర్శించ వలసిందిగా అధ్యక్షులు లీషాన్‌చీని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆహ్వానించారనీ దీనికి లీ షాన్ అంగీకరించారనీ అయితే ఆ విషయం మీద తుది నిర్ణయం జరగలేదని ప్రశ్నలకు సమాధానం చెబుతూ చౌ-ఎన్-లై అన్నారు

ఉగాండా గగన సీమను అతిక్రమిస్తున్న కాంగో గూఢచారి విమానాలు

కంపాల మార్చి 11

కాంగోగూఢచారి విమానాలు ఉగాండా గగనసీమను అతిక్రమించి శ్రీలంకకు వొచ్చుకు వచ్చిన ఉదంతాలు అనేకంవున్నాయనీ కాంగోలోని స్టాంలేవిలాకు అమెరికా అయుధాలు సరఫరా చేయడం సహించరానిదనీ ఉగాండా ప్రధాని డాక్టరు మిల్టన్-ఒబ్- పార్లమెంటులో ప్రసంగిస్తూ విమర్శించాడు.

BIG OR SMALL

ALL CUSTOMERS RECEIVE THE SAME COURTEOUS AND PROMPT ATTENTION FROM

STATE BANK OF HYDERABAD

WHICH IS

Ever at Your Service

THROUGH ITS

105

Offices

హోటల్ పనివారి వేతనాల స్కేళ్లు

విజయవాడపట్టణ హోటల్ వర్కర్ల యూనియన్ తీర్మానం

విజయవాడ మార్చి 12

విజయవాడ పట్టణ హోటలు వర్కర్ల యూనియన్ 4 వ మహాసభ సందర్భంలో నిన్న రాత్రి యూనియన్ వార్షికోత్సవ సమావేశం జరిగింది 400 మంది హాజరయ్యారు

మహాసభలో ఈ దిగువ తీర్మానాలు చేయబడినాయి

డిటెన్యూలను విడుదలచేయాలి దేశరక్షణ చట్టాన్ని రద్దుచేయాలి

సర్వీసుతో నిమిత్తంలేకు డా ఏ హోటలు కార్మికునిపై నైనా నేరారోపణచేయబడినప్పుడు విచారణ జరిపి రుజువు కాకముందే వుద్యోగములోనుండి సస్పెండు చేయటంగాని డిస్మిస్ చేయటంగాని జరిగరాదు అలా జరిగినచో కేసు ఎర్యవసానం తేలేవరకు తగదాలలో వున్న కార్మికులకు లోబడ వదుపాయములు యజమానులే కల్పించాలి

ఏ యజమాని బనా కార్మికులకు నష్టపరిహారం యిచ్చి తొలగించినా అదే స్థలంలో అదే వ్యాపారం జరుగుతున్నప్పుడు పాత కార్మికులకే తిరిగి వుద్యోగం యివ్వాలి

హోటలు కార్మికులకు ఉద్యోగంలో చేరిన వెంటనే సర్వీసు కాదు యివ్వాలి

కార్మికులకు ఇ యస్ ఐ స్కీము వర్తింపజేయాలి

ప్రావిడెంటు ఫండు కంట్రిబ్యూషన్ మినహాయింపు చేసే సందర్భంలో కార్మికుని పూర్తి జీతం మీద మినహాయింపులు ఇప్పటి వలె- భోజనపు అలవెన్సు పోను మిగిలిన జీతమీదనే లెక్కగట్టి మినహాయించరాదు

ఏ విధమైన శెలవులూ భోజనపు అలవెన్సు మినహాయించరాదు.

ఇక్కడ నాలుగు రోజులకు మించి నెలవు పెట్టినప్పుడు మాత్రమే డాక్టరు సర్టిఫికేటు కోరాలి

హోటలు కార్మికులకు ఈ దిగువ విధంగా వేతనాల స్కేళ్ళు నిర్ణయించాలని కోరారు

"ఏ" తరగతి (జనక్, వరకుమార్డర్) రు. 130-5-170

"బి" తరగతి (అసిస్టెంటు) పనివారికి రు 80 4-115

గ్రైండింగు కాఫీ మాస్టర్ అటు పూరి దపాతీ పనివారలను "సి" తరగతిలో చేర్చాలి

"డి" తరగతి (సప్లయర్స్) 60-3-90

స్టార్‌డాయ్ వెజిటబుల్ కట్టర్ పైరమన్‌లను "సి" తరగతిలో చేర్చాలి

"డి" తరగతి (క్లీనర్ వాచ్‌మన్ రూంబాయ్ వగైరా) 45 3 75

ప్రతి తరగతి పనివారికీ నెలకు రు 15 లు చొప్పున కరువు భత్యం యివ్వాలి పై మొత్తాలలో నుండి మిత్రెడ్ హోటలు అయితే నెలకు రు 30 లు, కాని వాటిలో నెలకు రు 30 లు చొప్పున భోజనం అలవెన్సు గది అద్దె క్రింద మినహాయించాలి

శ్రీయుతులు వెల్లంకి సుబ్బారావు (అధ్యక్షులు), వి. లక్ష్మీనారాయణ టి కె రాజగోపాల్ (ఉపాధ్యక్షులు), యు. ఆర్ వి రమణ(ప్రధాన కార్యదర్శి) కె చంద్రశేఖరన్ ఏ రాజన్ (సహాయ కార్యదర్శులు) టి వెంకటేశ్వరరావు (కోశాధికారి) కాశీపతి సుబ్బారావు యస్ అప్పారావు, మదన ఆర్ కృష్ణ ఆదిత్యారావు, శ్రీనివాసరావు కె రామారావు పదాశివన్ రాజారావు అడ్డుగం రామమూర్తి రామాంజయ్యగార్లు సభ్యులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడి ది

సభ జయప్రదంగా జరగాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బోన్నభట్ల సత్యనారాయణగారు సందేశం పంపారు గుంటూరు మంగళగిరి పట్టణ హోటల్ వర్కర్సు యూనియన్‌లకార్యదర్శులు సభకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. (వి. వి)

కైరాన్ హత్యకేసులో నిర్దిష్టమైన ఆచూకీ

పోలీసు వర్గాల కథనం

న్యూఢిల్లీ మార్చి 11

కైరాన్ హత్యకేసు దర్యాప్తు సందర్భంగా అరెస్టు చేసిన ఢిల్లీ టాక్సీ యజమాని శ్రీ చరణ్ జీత్ సింగ్‌ను ప్రశ్నించిన ఫలితంగా కొంత నిర్దిష్టమైన ఆచూకీ దొరికినట్లు పోలీసుల సన్నిహిత వర్గాల వారు చెబుతున్నారు

ఈ హత్యా రహస్యాన్ని నాటికి 40 వంతులు ఛేదించినట్లు ఉన్నత పోలీసు వరాల వారు చెప్పారు

గత 24 గంటలలోనూ ఢిల్లీ - పంజాబులలో అనేక పోలీసు బృందాలు పెక్కుప్రాంతాలపై ఏక సమయంలో దాడులు జరిపాయి

గత కొన్ని రోజులలో ఢిల్లీ పంజాబులలో అరెస్టయిన 5 గురు వ్యక్తులను ప్రశ్నించిన సమయంలో దొరికిన ఆచూకీని పురస్కరించుకొని ఈ దాడులు జరిపారు ఈ హత్యనుగురించి ఈ ఐదుగురికీ కొంత తెలుసు నని పోలీసువరాలవారు చెప్పారు

కొంతమంది వ్యక్తులను గుర్తించడానికై పంజాబ్ పోలీసులు పాక్ భారత సరిహద్దుల్లో ఉన్న రెండు పంజాబ్‌జిల్లాలకు గతరాత్రి వెళ్ళారు

రామ ఒకే ఒక వ్యక్తికోసం చూస్తున్నామనీ అతని గురించి తమకు నిర్దిష్టమైనసమాచారం తెలుసునని పోలీసు వర్గాలవారు చెప్పారు

ఢిల్లీ టాక్సీ యజమానిని గత సోమవారం నాడు పోలీసులు అరెస్టు చేశారు తన కార్లలో ఒక దానిని కొత్తమనిషి అద్దెకు తీసుకొన్నట్లు ఇరవు పోలీసులకు చెప్పినట్లు తెలుస్తున్నది అయితే ఇరవు అద్దెకు తీసుకున్నవారి పేర్లు చెప్పలేదట

పత్రికల ప్రకారం జరిగిన కైరాన్ హత్యకేసులో ఉపయోగించబడినట్లు అనుమానించిన రెండు కార్లను పోలీసులు గుర్తించ గలిగారని ఉన్నత పోలీసు వర్గాలవారు చెబుతున్నారు

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటన

కైరాన్ హత్యకేసు దర్యాప్తులో కొంత నిర్దిష్టమైన ఆచూకీ దొరికి దని పంజాబ్‌ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ నేడు పంజాబు శాసనసభలో ప్రకటించాడు

బడ్జెట్‌పై చర్చ జరుగుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి తోక్యం కల్పించుకొని ఈ విషయాన్ని తెలుపుతూ హంతకులను పట్టుకొనడానికి ఈఆచూకీఉపకరిస్తుందన్నారు.

దోర్నకల్-కొత్తగూడెం మధ్య రైళ్ళు

సంఖ్య పెంచడం అవసరం

కొత్తగూడెం మార్చి 10

దోర్నకల్ - భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైనులో ఆదనపు ప్యాసింజర్ బళ్ళ కోసం యీ ప్రాంతపు ప్రజలు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు ఈ విషయం రైల్వే అధికారులకు యీ ప్రాంత ప్రజలు అనేక సార్లుమహజర్లు కూడా సమర్పించడంజరిగింది

ఈప్రాంతంలో ప్రస్తుతం కిన్నెరసాని అనకట్ట కొత్తగూడెం పవర్ స్టేషన్ల నిర్మాణం జరుగుతున్నందువల్ల యీరైనుపై ప్రయాణీకుల ఒత్తిడి పెరిగింది

ప్రయాణీకుల ఒత్తిడి పెరిగిన దృష్ట్యా దోర్నకల్ కొత్తగూడెంమధ్య ప్యాసింజర్ బండ్ల సంఖ్యను అదనంగా పెంచాలని కోరుతూ కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టు కమిటి నేడిక్కడ తీర్మానించింది

గృహనిర్మాణాలకై కేంద్ర ప్రభుత్వ రుణాలు

లోక్‌సభలో శ్రీ ఖన్నా వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 11

పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు యజమానులు తప్పని సరిగా ఇండ్లను కట్టించాలని చట్టం చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని లోక్‌సభలో గృహనిర్మాణమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా చెప్పారు.

గతంలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల గృహనిర్మాణాలకు పారిశ్రామిక యజమానులకు 50 శాతంచొప్పునగానూ 25 వడ్డీగానూ యిస్తున్నదని యిపుడు 75 శాతం చొప్పునగానూ 25 వడ్డీగానూ ఇవ్వాలని ప్రభుత్వ అభిప్రాయం అనీ గూడా శ్రీ ఖన్నా తెలియచేశారు.

ప్రభుత్వోద్యోగుల ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

కతిసుకో వలసిందనీ కోరుతూ యీ రోజు బెంగాల్ శాసనసభముందు 10 వేల మంది కార్మికులు ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనను బెంగాల్ రాష్ట్ర సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సంస్థలనుండి ప్రభుత్వ ఆఫీసులనుండి ఉద్యోగులు పూరే గింపుగాబయలుదేరి రాజభవన్ దక్షిణప్రాంగణం ముందు ప్రదర్శనలు జరిపారు. పోలీసులు 144 సెక్షన్ క్రింద వారిని ఆపివేశారు 2 లక్షల ప్రభుత్వోద్యోగుల కోర్కెలను నిరాకరిస్తున్న ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ ఒక మెమోరాండాన్ని శాసనసభ్యు లందరికీ పంపిపెట్టారు

జిల్లా అధికారుల ముందు సబ్ డివిజనల్ అధికారుల ముందు ప్రదర్శనలు జరుపనుమని ఈ సమన్వయ కమిటీ వివిధ జిల్లా సంఘాలకు తెలియజరచింది.

బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

ఉద్యోగుల కోర్కెలపట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా

కలకత్తా మార్చి 11

బెంగాల్ ప్రభుత్వోద్యోగుల డిమాండ్లపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న పాశుపతాస్త్ర రహిత వైఖరికి నిరసనగా నేడు బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు

తమ కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకై నేడు శాసనసభ భవనంవద్ద ప్రదర్శనలు జరపడానికి ఈరోజుపూగా వచ్చిన వేలాదిమంది ఉద్యోగులను భవనం చెంతన కొంతదూరంలో పోలీసులు అడ్డుకొన్నారు శాసనసభ భవనం ప్రాంతంలో విశేషాజ్ఞలను విధించారు

శాసనసభలో వివిధ ప్రతిపక్ష నాయకులు ఈ ప్రదర్శనలను ప్రస్తావించి ప్రదర్శకుల ప్రతినిధి వర్గాన్ని కలుసుకొనవలసినదిగా ముఖ్యమంత్రిని కోరారు

దానికి ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సమాధానం చెబుతూ ప్రభుత్వం తన ఉద్యోగుల ఇక్కట్లను బాగా గుర్తిస్తుందని ప్రతిపక్ష పార్టీలు కనపరిచే సానుభూతి కృతజ్ఞతలు తెలియచేస్తున్నదని అన్నారు ముఖ్యమంత్రి మాటలకు ప్రతిపక్ష సభ్యులు అనేకమంది నిరసన తెలిపారు. దీనితో శాసనసభలో రభస ప్రారంభమై కొంతసేపటివరకూ గందరగోళం చెలరేగింది

తర్వాత ముఖ్యమంత్రి తిరిగి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రభుత్వం ఉద్యోగులకు ఎక్కువగా జీతాలు హెచ్చించ లేదన్నారు

దీనితో ప్రభుత్వ పై బరిని నిరసిస్తూ ప్రతిపక్షమంతా వాకౌట్ చేసింది.

ఆంధ్రలో 200 మెగావాట్లు విద్యుచ్ఛక్తి కొరత

తొలి ప్రణాళికాంతానికి ఏర్పడగలదని శ్రీ కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 11

ఆంధ్రప్రదేశ్‌లో మూడవ ప్రణాళికాంతం నాటికి 200 మెగావాట్ల మేరకు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడగలదని భావిస్తున్నట్లు, కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ కె ఎల్ రావు తెలిపారు.

నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉత్పత్తి సమసరించి ఆంధ్ర రాష్ట్ర అవసరాలకు కావలసిన విద్యుచ్ఛక్తి మూడవ ప్రణాళికాంతం నాటికి అక్కడ ఉత్పత్తి కాదని 200 మెగావాట్ల వరకు కొరత ఏర్పడగలదని తెలిపారు

ఈ పరిస్థితిని వెంటనే దక్కించవలసి. అలా కానిచో ఆంధ్రరాష్ట్రం మూడవ పంచవర్ష ప్రణాళికాంతంనాటికి విద్యుచ్ఛక్తిఉత్పత్తి విషయంలో చాలా వెనుకబడిపోగలదని అన్నారు

ఈ పరిస్థితిని మెరుగు పర్చటానికి కేంద్ర ప్రభుత్వం చాలా ఆతురత చెందుతున్నదని తెలియచేశారు.

ఆంధ్ర రాష్ట్రంలో నెమ్మదిగా కొనసాగుతున్న విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు అభివృద్ధి పట సమావేశంలో పాల్గొన్న పలువురు సభ్యులు తమ ఆందోళనను వ్యక్తపరచారు.

రాష్ట్రంలోగల కొన్ని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను పార్లమెంటు సభ్యులబృందం ఒకటి పరిశీలించి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో వాటి పామర్థ్యం గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని రావాలిని సమావేశంలో పాల్గొన్న కొందరు సభ్యులు సూచించారు

నేడిక్కడ జరిగిన ఈ పార్లమెంటు సభ్యుల సమావేశానికి కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ ఎన్ డి మిశ్రా పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ మొహిదీ కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు

రాష్ట్ర అవసరాలను తీర్చేందుకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని అధికం చేయాలనే సమస్యతోపాటు గ్రామాలకు విద్యుత్ సరఫరా జరిగేలా సౌకర్యాలకల్పన వరద నిరోధక చర్యలగురించి కూడా సమావేశం చర్చించింది

మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి తలకు 35 యూనిట్లు వినియోగం 28 యూనిట్లు వుండగలదని అయితే దేశం మొత్తం మీద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తలకు

(మిగతా 2 వ పేజీలో)

45 సంవత్సరాలుగా
ఖ్యాతి నొందినది

కృష్ణవేణి ఇంకు

వ్యాపారవిపరాలకు, డిస్ట్రిబ్యూషన్ రైట్సుకు
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్,
మద్రాసు - 21

SwASTIC

ఇంకా ఎడతెగని ప్రజాసమూహాన్ని
కోలాహలంగా ఆకర్షిస్తూంది!

నేడే మీరు సకుటుంబ బంధుమిత్ర సమేతముగా విచ్చేసి ఆనందించండి!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్
విజయవాడ (ఫోన్ 2277) జింఖానా గ్రౌండ్‌లో



రోజూ 2 ఆటలు సా॥ 6-30 రా॥ 9-30

ప్రేక్షకుల సౌకర్యార్థం ఆదివారంతోపాటు శనివారంకూడా సా॥ 3-00 మ్యాటినీ ఏర్పాటు చేయబడినది

మచిలీపట్టణమునకు చెందినవారే ప్రొపైటర్ డి కేశవరావు

క్రూరజంతువులతో వారుచేయుచు వివిధరకములైన పనులు చిన్నలకు, పెద్దలకూ ఒకేస్థాయిలో వినోదము కలిగించును

ఉ॥ 8 మొ॥ 11 గం॥ ల మధ్య మొదటి ఏ రెండు తరగతులకైనా అడ్వాన్సుగా టిక్కెట్లను కొనుక్కొని మీ సీట్లు గ్యారంటీ చేసుకొనండి

మాన్స్‌ఫీల్డ్
కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

MRF

మంగమ్మ శపథం

దర్శకత్వం బి. విఠలాచార్య • నిర్మాత డి.వి.ఎస్.రాజు

కోడైరెక్టర్ యస్ డి లాల్ సంగీతం టి వి. రాజు • రచన సముద్రాల జూనియర్

(వెండితెరపవల వెల ఒకరూపాయి ప్రతులకు శ్రీవెంకటసాయి పబ్లికేషన్సు, బుజ్జాను-17) (త్వరలోనే)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొమ్మాగళ్ల రాజగోపాలరావు, శ్రీకాంత్ ఆర్ట్ ప్రింటర్స్ నిలయంలో ముద్రించి ప్రచురించారు. సంపాదకుడు: పేడాపాడు జగన్నాథశాస్త్రి